జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 26, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో కారు బీభత్సం

మండల కేంద్రంలో పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- ఎస్సై మధు పైకి వేగంగా దూసుకెళ్లిన కారు
- గత్యంతరం లేక కారు బానెట్ పైకి దూకిన ఎస్సై



వివరాలు 9లో..



# వైభవంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం

- స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి పులకించిన భక్తజనం
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వేద పండితులు

**తలకొండపల్లి జనవరి25 (ప్రజాజ్యోతి):** చెన్నకేశవస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని,భక్తి భావంతోనే ప్రజలకు ముక్తి లభిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా నిర్వహించారు.ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి కళ్యాణం కన్నుల విందువుగా కొనసాగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆలయ పూజారులు పూర్ణ కుంభముతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.చెన్న కేశవుడి కళ్యాణాన్ని పచ్చని మామిడి తోరణాలు బాజా భజంత్రీలతో వేద బ్రాహ్మణులు రామ శంకర శర్మ,ఆంజనేయ శర్మ,వెంకటేశ్వర శర్మ,శ్యామ్ శర్మ,శ్రీనివాసామూర్తి శర్మ,పట్టాభి రామశర్మల మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి కళ్యాణం ఘనం

వివరాలు5లో..



# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అత్యాధునిక లహోటీ ఐ సెంటర్ ప్రారంభం

శేరిలింగంపల్లి,జనవరి 25 (ప్రజాజ్యోతి): అత్యుత్తమ వైద్య సేవలే లక్ష్యంగా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని కొండాపూర్ లో ఉన్న ప్రణవ వైష్ణోయ్ బిజినెస్ పార్క్ లో ఏర్పాటు చేసిన లహోటీ ఐ సెంటర్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు.కంటి వైద్య రంగంలో అత్యుత్తమ ప్రమాణాలు,రోగి సంరక్షణే ధ్యేయంగా ఈ కేంద్రం రూపుదిద్దుకుంది. విశాలమైన పార్కింగ్,ప్రత్యేక విభాగాలు కలిగిన ఈ కేంద్రం ప్రజలకు ప్రపంచ స్థాయి కంటి చికిత్సను మరింత చేరువ చేయనుంది.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... పేద, ధనిక తేడా లేకుండా నాణ్యమైన కంటి వైద్యం అందించడంలో ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల కృషి ఎనలేనిదన్నారు.అత్యాధునిక పరిశోధనలు, అత్యుత్తమ కంటి వైద్యానికి ఈ ఆసుపత్రి ఎంతో పేరుగాంచిందన్నారు.చికిత్స ఎంత క్లిష్టమైనా, రోగి ఆర్థిక స్థితి ఏదైనా అందరికీ కంటి ఆరోగ్యాన్ని అందుబాటులోకి తీసుకరావడంలో ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల చేస్తున్న సేవలకు తెలంగాణ గర్వపడుతుం దన్నారు.ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వ్యవస్థాపక చైర్మన్

4లో..

# కంటోన్మెంట్ బోర్డును మున్సిపల్ కార్పొరేషన్‌లో కచ్చితంగా విలీనం చేయాలి: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్




బోయిన్ పల్లి, జనవరి 25.(ప్రజజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో తప్పనిసరిగా విలీనం చేయాల్సిందేనని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేపట్టిన రిలే నిరాహార దీక్షల ఆరో రోజున ఆయన దీక్షా శిబిరాన్ని సందర్శించి ఎమ్మెల్యేకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే శ్రీ గణేష్

2లో..

# ఘనంగా హ్యాపీ హార్ట్స్ చిల్డ్రన్ క్లినిక్ ప్రారంభోత్సవం

"ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

3లో..



# నేరస్తుల పాలిట సింగం

-సంచలనమైన కేసులను చేదింపు
-ద్విచక్రవాహనంపై గస్తీ చేస్తుండగా బుల్లెట్ దొంగల గుర్తింపు
-డివి కిరణ్ పనితీరు భేష్ అంటున్న స్థానికులు



వివరాలు7లో..

# కంటోన్మెంట్ బోర్డును మున్సిపల్ కార్పొరేషన్‌లో కచ్చితంగా విలీనం చేయాలి: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్




**బోయిన్ పల్లి, జనవరి 25. (ప్రజజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో తప్పనిసరిగా విలీనం చేయాల్సిందేనని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేపట్టిన రిలే నిరాహార దీక్షల ఆరో రోజున ఆయన దీక్షా శిబిరాన్ని సందర్శించి ఎమ్మెల్యేకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేపట్టిన దీక్షలు పూర్తిగా న్యాయబద్ధమైనవని పేర్కొన్నారు. కంటోన్మెంట్ ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ ఉద్యమం కీలకమని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఈ దీక్షలకు మద్దతు తెలిపి ప్రజల కష్టాలు తీర్చేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే దీక్షలను అపహాస్యం చేస్తూ, పార్టీలకతీతంగా మద్దతు ఇవ్వకుండా బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు అనవసర వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన విమర్శించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నూతన జిల్లాలను తొలగించబోతుందంటూ తప్పుడు ప్రచారం చేయడం తగదని అన్నారు. 200 సంవత్సరాల చరిత్ర కలిగిన సికింద్రాబాద్‌ను అప్పటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ రాజకీయ వ్యాఖ్యలకే పరిమితం కాకుండా, కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని కాలనీల్లో నివసిస్తున్న ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా మౌలిక సదుపాయాల లేమితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి బాధలను గుర్తించి ఎమ్మెల్యే శ్రీ గణేష్ తన శక్తివంచన లేకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అద్దంకి దయాకర్ అభినందించారు. కంటోన్మెంట్ బోర్డును విలీనం చేయకపోతే, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి పెద్ద ఎత్తున దీక్షలు చేపట్టి శ్రీ గణేష్‌కు మద్దతుగా నిలుస్తామని ఆయన స్పష్టం చేశారు.



# క్యాబ్ డ్రైవర్ కుటుంబానికి రూ.22 వేల ఆర్థిక సహాయం



**ఓల్డ్ బోయిన్ పల్లి, జనవరి 25. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్‌కు చెందిన క్యాబ్ డ్రైవర్ యూనియన్ అసోసియేషన్ సభ్యుడు ఎన్. రాములు గత నెల డిసెబర్ 2, 2025న గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మృతుని కుటుంబ సభ్యులకు రూ. 10,000 నగదు సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ తరఫున మరో రూ. 12,000 అందజేశారు. మొత్తం రూ. 22,000లను రాములు భార్య ఎన్. కవిత, కుమార్తెలు భువనేశ్వరి, సాయి వాణి, శ్రీ వల్లి, లక్కీలకు కార్పొరేటర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఏ. స్వామితో పాటు పరమేష్, జూకంటి రాజేష్, తిరుతేష్, రాజేష్, నవీన్, బాల్రాజ్, శేఖర్, శంకర్, శ్రీశైలం, శ్రీకాంత్ తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి తమ సంఘీభావాన్ని తెలిపారు. కష్టకాలంలో ఇలాంటి సహాయాలు కుటుంబానికి ఎంతో ఊరటనిస్తాయని వారు పేర్కొన్నారు.

## భక్తుల కొంగు బంగారమైన చిత్తరమ్మ తల్లిని దర్శించుకున్న కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ జనవరి 25(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని గాజులరామారం గల అంగరంగ వైభవంగా జరుగుతున్న ప్రఖ్యాతగాంచిన శ్రీ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతరలో భాగంగా ఈరోజు ముఖ్యమైన అమ్మవారి జాతర సందర్భంగా పూజ కార్యక్రమలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు లికూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు... ఈ సందర్భంగా కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పేదల కొంగుబంగారమైన ఆ చిత్తరమ్మ తల్లి ఆశీస్సులు కృప, కటాక్షాలు, చల్లని దీవెనలు, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు, అనంతరం ఆలయ కమిటీ వారు కూన శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. చిత్తరమ్మ దేవి ఆలయ ప్రాంగణమంతా భారీ సంఖ్యలో భక్తులతో కిటకిటలాడుతుంది, ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటూ, తమ మొక్కులను చెల్లిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, సభ్యులు బాలరాజు, ఇతర సభ్యులు మరియు స్థానిక డివిజన్ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అత్యాధునిక లహోటీ ఐ సెంటర్ ప్రారంభం



**శేరిలింగంపల్లి, జనవరి 25 (ప్రజాజ్యోతి):** అత్యుత్తమ వైద్య సేవలే లక్ష్యంగా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని కొండాపూర్ లో ఉన్న ప్రణవ వైష్ణోయ్ బిజినెస్ పార్క్‌లో ఏర్పాటు చేసిన లహోటీ ఐ సెంటర్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. కంటి వైద్య రంగంలో అత్యుత్తమ ప్రమాణాలు, రోగి సంరక్షణే ధ్యేయంగా ఈ కేంద్రం రూపుదిద్దుకుంది. విశాలమైన పార్కింగ్, ప్రత్యేక విభాగాలు కలిగిన ఈ కేంద్రం ప్రజలకు ప్రపంచ స్థాయి కంటి చికిత్సను మరింత చేరువ చేయనుంది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... పేద, ధనిక తేడా లేకుండా నాణ్యమైన కంటి వైద్యం అందించడంలో ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల కృషి ఎనలేనిదన్నారు. అత్యాధునిక పరిశోధనలు, అత్యుత్తమ కంటి వైద్యానికి ఈ ఆసుపత్రి ఎంతో పేరుగాంచిందన్నారు. చికిత్స ఎంత క్లిష్టమైనా, రోగి ఆర్థిక స్థితి ఏదైనా అందరికీ కంటి ఆరోగ్యాన్ని అందుబాటులోకి తీసుకరావడంలో ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల చేస్తున్న సేవలకు తెలంగాణ గర్వపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జీ ఎన్ రావు మాట్లాడుతూ... అత్యవసరం ఉన్న రోగులకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందుబాటులోకి తేవడం మా లక్ష్యమన్నారు. నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బంజా రా హిల్స్?కు రావడం సాధ్యపడదన్నారు. అందుకోసం ప్రజలకు దగ్గరగా సేవలు అందించేందుకు ఉప కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇది మా నాలుగో ఉప కేంద్రం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామ న్నారు. అత్యున్నత ప్రమాణాలతో కంటి వైద్య సేవలు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలన్నదే లక్ష్యమన్నారు. నాణ్యతతో కూడిన చికిత్స ఉచితంగా అందించడం కూడా అన్నారు. ఖర్చు ఉత్తమ వైద్యానికి అడ్డంకి కాకూడదన్నారు. అధిక వ్యయంతో కూడిన అత్యాధునిక చికిత్సలు కూడా ఈ కేంద్రంలో అత్యుత్తమ నాణ్యతతో అందించనున్నామని చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలో కూడా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ రాష్ట్రాలలో అత్యంత దూర ప్రాంతాలకు చేరుకునే దిశగా కృషి చేస్తున్నామ న్నారు. దేశ, విదేశాల్లో ఇలాంటి పద్దెనిమిది కేంద్రాలకు మద్దతు ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్ మాట్లాడుతూ... ప్రజలకు మరింత దగ్గరగా కంటి వైద్య సేవలను తీసుకెళ్లడమే మా లక్ష్యమన్నారు. లహోటీ ఐ సెంటర్‌ను కొండాపూర్‌కు మారుస్తూ చేపట్టిన ఈ చర్య సమాజానికి ప్రత్యేక కంటి వైద్యం మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో కీలకమైన అడుగన్నారు. 1995లో మా కమ్యూనిటీ అవుట్?రీచ్ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. ఇప్పుడు మా సేవల పరిధి 317 ప్రాంతాలకు విస్తరించిందన్నారు. పట్టణాలు విస్తరిస్తుండటంతో ట్రాఫిక్ పెరగడం, ప్రయాణ సమయం ఎక్కువ కావడం రోగులకు సవాలుగా మారుతుందన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రాథమిక వైద్య సేవలను బలోపేతం చేయడమే కాకుండా, రోగుల సౌకర్యం, అందుబాటును పెంచేందుకు పట్టణ ఉప కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాల ద్వారా రోగులు సులభంగా సేవలు పొందగలుగుతున్నారని తెలిపారు. దాదాపు 95 శాతం చికిత్సలు స్థానికంగానే అందించనున్నామని పేర్కొన్నారు. అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు, అరుదైన కంటి వ్యాధులకు చికిత్స అవసరమైన రోగులే ప్రధాన కేంద్రాలకు రావాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం విజయవాడ, విశాఖపట్నం, కడప, భువనేశ్వర్?లలో నాలుగు తృతీయ స్థాయి వైద్య కేంద్రాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం సుమారు 24 లక్షల మంది ఔట్ పేషెంట్ రోగులకు సేవలు అందిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి రోగులు మా కేంద్రాలకు వస్తున్నారన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకే పరిమితం కాకుండా మా సేవలను మరింత విస్తరించేందుకు సాంకేతిక ఆవిష్కరణలు స్వీకరించామన్నారు. మా బృందం అభివృద్ధి చేసిన కనెక్ట్?కేర్ అనే టెలీ ఆప్తాల్మాలజీ వేదిక ద్వారా రోగులు తమ వైద్య రికార్డులను అప్?లోడ్ చేసుకోవచ్చన్నారు. వాటిని మా వైద్యులు పరిశీలించిన తర్వాత ఫోన్ లేదా వీడియో కాల్? ద్వారా సంప్రదింపులు చేస్తామన్నారు. భవిష్యత్తులో సాంకేతికతను మరింత సమర్థవంతంగా వినియోగించి కంటి వైద్య సేవలను ప్రజల గడప దాకా తీసుకెళ్లాలన్నదే మా లక్ష్యమన్నారు. ప్రతి రోగికి 50 కిలోమీటర్ల పరిధిలో చవకైన, నాణ్యమైన కంటి వైద్యం అందుబాటులో ఉండాలన్న దృష్టితో ముందుకు సాగుతున్నామని చెప్పారు.




## కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో పాల్గున్న: గ్రాండ్ మాస్టర్ వి.రవీందర్ కుమార్



**కుత్బుల్లాపూర్ జనవరి 25 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జై రామ్ నగర్ సుచిత్ర లో నిర్వహించిన బి అర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ పరీక్షలు అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు వంద మంది విద్యార్థులు పాల్గొని తమ యుద్ధ కళా నైపుణ్యాలను ప్రదర్శించారు. విద్యార్థులు కరాటేలోని కటాస్, స్పైరింగ్, టెక్నిక్స్ మరియు ఆత్మరక్షణ పద్ధతులను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. బెల్టుల ప్రదానం: ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు, ఎల్లో బెల్ట్, ఆరెంజ్బెల్ట్, మరియు పర్పుల్ బెల్టులతో పాటు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరాటే గ్రాండ్ మాస్టర్ వి రవీందర్ కుమార్, బి. ఆర్ మార్షల్ ఆర్ట్ ఫౌండర్. రేవప్ప (రవి), కరాటే అన్వర్, జ్యోతిష్, మురళి మరి యు రవి నాయక్ పాల్గున్నారు. అనంతరం మాస్టర్ రవీందర్ కుమార్ మాట్లాడుతూ చదు వుతోపాటు, కరాటే కేవలం ఒక క్రీడ మాత్రమే కాదని, అది క్రమశిక్షణను మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని పిల్లలను ప్రోత్సహించారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పేద ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించడమే నా లక్ష్యం బి కే ఆర్



**కుత్బుల్లాపూర్ జనవరి 25(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్లో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి బస్తీలలో ఉంటున్నటువంటి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే ఏకైక లక్ష్యమని తెలియజేశారు ఇకనుంచి నియోజకవర్గంలో కూడా వైద్య సేవలు మరింత వేగవంతం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ నాయకులు పండగ వెంకటేష్ శ్రీశైలం యాదవ్ సాధు యాదవ్ మ హేష్ శివారెడ్డి గణేష్ నరసింహారెడ్డి జగన్ ముదిరాజ్ శివ గౌడ్ మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## మౌలిక వసతుల కల్పనతోనే గ్రామాభివృద్ధి సర్పంచ్ దేరంగుల శంకర్

### మల్కీజుగుడలో యుజీడి నిర్మాణ పనులు ప్రారంభం



**యాచారం, జనవరి 25 (ప్రజాజ్యోతి)**: పాలకవర్గం సమన్వయంతో ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులు గుర్తించి గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నామని సర్పంచ్ దేరంగుల శంకర్ తెలిపారు. మల్కీజుగూడలో యూజీడి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని సర్పంచ్ చెప్పారు. యూజీడీ వ్యవస్థ వల్ల రోడ్లపై మురుగునీరు పారకుండా, ప్రజారోగ్యం మెరుగుపడటంతో పాటు పారిశుధ్య సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రత్యేకించి భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులతో శాశ్వత ప్రాతిపదికన 10వ వార్డు ప్రజలకు మేలు జరుగుతుం దని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డమోని శిరీష, వార్డు సభ్యులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హ్యాపీ హార్ట్స్ చిల్డ్రన్ క్లినిక్ ప్రారంభోత్సవం

### "ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్.రెడ్డి పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ బృంగి హాస్పిటల్ పరిధిలో నూతనంగా ఏర్పడినటువంటి హ్యాపీ హార్ట్స్ చిల్డ్రన్ క్లినిక్ ఘనంగా ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఇలాంటి అత్యాధునికమైన వైద్య సౌకర్యాలు మన దగ్గరకు రావడం ఎంతగానో అభినందిం చవలసిన విషయం అన్నారు చిన్నారులకు చక్కటి వైద్యం అందించి ప్రజల మన్ననలు పొందాలని వారికి అభినందనలు తెలియజేశారు మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు అనంతరం డాక్టర్ రాహుల్ సామల డాక్టర్ హిమబిందు రేడియాలజీ మాట్లాడుతూ పిల్లలకు సమగ్రమైన వైద్య చికిత్సలు అందించడం మా లక్ష్యం అని అన్నారు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి తీసుకురావటం బాల్యవ్యాధులను నివారించడం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు పిడియాట్రిక్స్ న్యూ బోర్న్ కేర్ వేక్సినేషన్ వెల్ బేబీ క్లినిక్ గ్రోత్ మరియు డెవలప్మెంట్ మానిటరింగ్ న్యూట్రిషన్ అండ్ ఫీడింగ్ గైడెన్స్ అడొల్ సెంట్ హెల్త్ కేర్ ల్యాబ్ మరియు ఫార్మసీ వంటి సౌకర్యాలు మా వద్ద ఉన్నాయని అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మోహన్ నారాయణ రమేష్ హాస్పటల్ యాజమాన్యం కాలనీవాసులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# అధికార కేంద్రీకరణకు వ్యతిరేకంగా సుపరిపాలన కోసమే జెనరేషన్-జెడ్





**శేరిలింగంపల్లి, జనవరి 25 (ప్రజాజ్యోతి):** మన పొరుగు దేశాలలో ఇటీవలి జెనరేషన్–జెడ్ తిరుగుబాటులు సుపరిపాలన లేకపోవడం, అధికార కేంద్రీకరణపై యువత అసంతృప్తిని సూచిస్తున్నాయని, పౌర సామాజిక థింక్ ట్యాంక్ సోషల్ కాజ్ ఆదివారం నిర్వహించిన శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లలో ప్రభుత్వాల కూల్చివేత– భారతదేశంలో ప్రజాస్వామ్య గణతంత్రానికి పాఠాలు అనే సెమినార్‌లో పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌కు ఓ ఎస్ డి ఆర్. రాధాకృష్ణన్ మాట్లాడుతూ...సుపరిపాలన లోపించడంతో యువత పూర్తిగా ఆర్థిక సమస్యలపై తమ స్వరాలను పెంచేలా చేస్తుందని తెలిపారు. సంస్థలు బలహీనపడటం, సమాజంలోని వివిధ సమూహాల ఆందోళనలను విస్మరించడం, ప్రజల ప్రాథమిక అవసరాల పట్ల ఉదాసీనత యువతలో అశాంతికి కారణమవుతుందని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా, గొప్ప అణచివేతను ప్రశ్నించడం, ప్రజాస్వామ్య చర్చ లేకపోవడం, నిర్ణయం తీసుకోవడంలో కేంద్రీకరణ కూడా ఇటువంటి దూకుడు ప్రతిచర్యలకు దోహదం చేస్తుం దని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి తిరుగుబాట్లు ఎక్కువగా ఆకస్మికంగా ఉంటాయని, ఎక్కువ కాలం మనుగడ సాగించకపోవచ్చని చెప్పారు. మన పొరుగు దేశాలలో మత పునరుజ్జీవనం కూడా భారతదేశం పట్ల ఆందోళనకు దారితీస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో తగ్గుతున్న మైనారిటీ జనాభా భారతదేశానికి సమస్యలను తెస్తుందని కూడా ఆయన చెప్పారు. సురక్షితమైన పొరుగు ప్రాంతం భారతదేశానికి స్థిరత్వాన్ని నిర్ధారిస్తుందని పేర్కొంటూ, చైనా భారతదేశాన్ని చుట్టుముట్టడానికి ప్రయత్నిస్తోందని, ఆ దేశాలలో తమ ముద్రను పెంచుకోవడానికి ప్రయత్నిస్తోందని, మన జాతీయ భద్రతకు సవాళ్లను కలిగిస్తుందని ఆయన తెలిపారు. పొరుగు దేశాలతో భారతదేశం ఎల్లప్పుడూ స్నేహపూర్వక సంబంధాలను కోరుకుంటున్నప్పటికీ, ఆ దేశాలకు 'పెద్దన్న' అనే భావన ఏదో ఒక సమయంలో అభద్రతను సృష్టిస్తుందని రాధాకృష్ణన్ చెప్పారు. విదేశాంగ విధానంలో బహుపాక్షిక భాగస్వామ్యానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాన్ని ప్రస్తావిస్తూ, విదేశాంగ విధానంలో స్వయంప్రతిపత్తి అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. విద్యను ప్రజాస్వామ్యీకరించాలని సూచిస్తూ, విద్య అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమాజంలోని కొన్ని సంపన్న వర్గాలకే పరిమితం కాకూడదని ఆయన స్పష్టం చేశారు. ఆ దేశాలు తమ జనాభాలోని కొన్ని వర్గాల ఆందోళనలను పరిష్కరించడంలో విఫల మవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. భారతదేశం వారి అభివృద్ధికి అపారమైన సహకారాన్ని అందిస్తున్నప్పటికీ, అది తన ఉదారవాద సహాయాన్ని ప్రదర్శించలేకపోతున్నదని ఆయన తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన పరోక్ష పన్నులు ఉ కేంద్ర వ్యయ ఆడిట్ (కాగ్) మాజీ డైరెక్టర్ సిహెచ్ వి. సాయి ప్రసాద్, సంస్థలు బలహీన పడినప్పుడు, ప్రస్తుత తరం నిరంకుశ పాలనను సహించే స్థితిలో లేదని హెచ్చరించారు. సోషల్ కాజ్ అధ్యక్షుడు డాక్టర్ దినేష్ కుమార్ కూడా మాట్లాడారు.

# ఖేలో ఇండియా క్రికెట్ మ్యాచ్‌లో సనత్‌నగర్ టైగర్స్ ఘన విజయం






**బోయిన్ పల్లి, జనవరి 25. (ప్రజా జ్యోతి):** ప్రధానమంత్రి ఖేలో ఇండియా పోటీలు సికింద్రాబాద్ జింఖానా మైదానంలో ఆదివారం ఉల్లాసభరిత వాతావరణంలో జరిగాయి. ఈ మ్యాచ్ లో సనత్‌నగర్ టైగర్స్, గోల్డెన్ టైమ్స్ జట్ల మధ్య ఉత్కంఠ భరిత మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో సనత్‌నగర్ టైగర్స్ జట్టు అద్భుతమైన ప్రదర్శనతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన గోల్డెన్ టైమ్స్ జట్టు నిర్ణీత 10ఓవర్లలో 7వికెట్ల నష్టానికి112 పరుగులు చేసింది. అనంతరం113 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సనత్‌నగర్ టైగర్స్ జట్టు 9.3 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి114 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించి విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో సతీష్ అద్భుతంగా రాణించి బ్యాటింగ్‌లో 22పరుగులు చేయడంతో పాటు బౌలింగ్‌లో 2కీలక వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడంతో ఆయనకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. కాగా మ్యాచ్ ఆరంభం నుండి ప్రతి ఓవర్ లో 10పరుగులతో ఆద్యంతం మ్యాచ్ ను పరిగెత్తించిన వెంకటేష్‌ను ప్రతిఒక్కరు అభినందించారు. అదే విధంగా చివరి ఓవర్లో 3ఫోర్లు కొట్టి రమేష్ అందరిని అలరించారు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో విజేత జట్టుకు సిటీ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడల ద్వారా యువత శారీరక దృఢత్వంతో పాటు క్రీడాస్ఫూర్తిని అలవరచుకోవా లని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం చేస్తు ఆరోగ్యంగా దృఢంగా ఉంటేనే దేశం కూడా ఆర్థికంగా బలంగా ఉంటుందని ఆకర్షించారు. జట్టులో పాల్గొన్న క్రీడాకారులుశ్రీకాంత్ యాదవ్ హెచ్ఎంటీవీ కెప్టెన్, సుధీర్ ఆంధ్రజ్యోతి, ప్రవీణ్ ఎన్టీవీ, ఎల్లేష్ స్వతంత్ర న్యూస్, సతీష్ ఈనాడు, కృష్ణ టెన్ టీవీ, ఇమ్రాన్ ఐ న్యూస్, రాంబాబు ఇండిపెండెంట్, వెంకట్ దిశ ,రమేష్ యాదవ్ ప్రజాజ్యోతి, కనకరాజు నమస్తే తెలంగాణ.

# జహంగీర్ పీర్ దర్గాను దర్శించుకున్న మంత్రి అజహారుద్దీన్

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలతో కలిసి సందర్శన



**నందిగామ, జనవరి 25(ప్రజాజ్యోతి):** చారిత్రాత్మకమైన హజరత్ జహంగీర్ పీర్ దర్గా ఎంతో పవిత్రమైందని ఇక్కడికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ఇక్కడి అభివృద్ధి గతం గతహా ఆ ప్రస్తావన లేకుండా జరగబోయేది చేసుకుంటూ చక్కగా అభివృద్ధి చేసుకుందామని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం హజరత్ జహంగీర్ పీర్ దర్గాను ఆయన సందర్శించుకున్నారు. పటాన్ చెరువు కాంగ్రెస్ నాయకుడు రామ్మోహన్ న్యాజ్ సందర్భంగా మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అదేవిధంగా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్రప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిల తో కలిసి బాబాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ..స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డితో కలిసి దర్శించుకోవడం జరిగిందని ఇక్కడ అభివృద్ధి గురించి అసెంబ్లీలో పలు సందర్భాల్లో తనకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శంకరన్న కోరు కున్న విధంగా ఇక్కడ అభివృద్ధి జరుగుతుందని గతంలో ఏం జరిగిందో తనకు తెలియదని ఇప్పుడు కొత్తగా అభివృద్ధిని మొదలు పెడదామని మంత్రి అజహారుద్దీన్ అన్నారు. భక్తులు ఎన్నో కోర్కెలతో బాబా వద్దకు వచ్చి ముక్కులు చెల్లించుకుంటానని వారందరికీ శుభం జరుగుతుందని తాను కూడా మొదటిసారి ఇక్కడికి రావడం జరిగిందని ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే శంకర్ అన్న ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నారని ఆయన ఎప్పుడూ ఇక్కడ పోటీ చేసిన గెలిపించాలంటూ మంత్రి విజ్ఞప్తి చేయడం విశేషం. ఎమ్మెల్యే శంకరన్న కోరుకున్న విధంగా దర్గాను అభివృద్ధి చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం మంత్రిని పలువురు భక్తులతో పాటు స్థానికులు ఘనంగా సన్మానించారు.

# కంటోన్మెంట్ విలీన పోరాటం మరో స్వతంత్ర పోరాటమే

## - రిలే నిరహార దీక్షకు మాజీ మంత్రి గీతా రెడ్డి సంఘీభావం






**బోయిన్ పల్లి, జనవరి25. (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ ప్రజల పట్ల చూపుతున్న వివక్షకు నిరసనగా, నామినేటెడ్ వ్యవస్థ పేరుతో నయా రాచరిక పాలన కొనసాగిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా కంటోన్మెంట్ బోర్డును వెంటనే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేయాలనే డిమాండ్?తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేపట్టిన రిలే నిరహార దీక్ష ఆదివారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు మాజీ మంత్రి గీతా రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్?పర్సన్ వెన్నెల గద్దర్, టీపీసీసీ మీడియా డ కమ్యూనికేషన్స్ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి లతో పాటు నియోజకవర్గానికి చెందిన యువత పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కంటోన్మెంట్ బోర్డు విలీన పోరాటం మరో స్వతంత్ర పోరాటం లాంటిదేనని, ఇది ప్రజాస్వామ్య హక్కుల కోసం జరుగుతున్న న్యాయపోరాటమని పేర్కొన్నారు. కంటోన్మెంట్ ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన సుమారు రూ. 1200 కోట్ల సర్వీస్ ఛార్జీలు కేంద్రం నుంచి రావాల్సి ఉన్నా ఇప్పటికీ ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. మన డబ్బులతోనే మనపై నామినేటెడ్ వ్యవస్థ ద్వారా రాచరిక పెత్తనం చెలాయిస్తున్న కంటోన్మెంట్ బోర్డు ప్రజలకు అక్కర్లేదని స్పష్టం చేశారు. కంటోన్మెంట్ ప్రజల ఓట్లతో ఎంపీగా ఎన్నికైన ఈటెల రాజేందర్ స్థానిక ప్రజల ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి బోర్డు విలీనానికి సహకరించాలని డిమాండ్ చేశారు. కంటోన్మెంట్ ప్రజల హక్కుల సాధన కోసం ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తామని, విలీన ప్రక్రియ పూర్తయ్యే వరకు పోరాటం ఆగదని నాయకులు స్పష్టం చేశారు.

# బైంసా మున్సిపాలిటీ ఇన్చార్జిగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ప్రత్యేక సమన్వయకర్తలను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియమించారు. ఈ క్రమంలో ముథోల్ నియోజకవర్గం బైంసా మున్సిపాలిటీకి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ని ఇన్చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును వివరించి, పార్టీ ఆశయాలను బలంగా ప్రజల మధ్యకు తీసుకెళ్లేలా పూర్తి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

# రాష్ట్రాలు, సర్పంచ్ హక్కులను కేంద్రం అరిస్తుంది

**ఢిల్లీ చట్టాలు పేదల పొట్టకొడుతున్నాయి**

**మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

**మన్సాన్ పల్లి చౌరస్తాలో భారీ నిరసన చేపట్టిన కాంగ్రెస్ నాయకులు**



**మహేశ్వరం, జనవరి 25,(ప్రజా జ్యోతి)** జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరు తొలగించి వీబీ జీరామ్ జీ పేరును పెట్టడంపై భారీ నిరసన చేపట్టారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మన్సాన్ పల్లి చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేఎల్ఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకానికి నిధులన్నీ కేంద్రమే భరించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పని కల్పించే బాధ్యతను గ్రామ సర్పంచ్ లకే అప్పగించాలని కోరారు. ప్రధాని మోడీ సర్కార్ ఢిల్లీలో కూర్చుని చట్టాలు మార్చి గ్రామీణ పేదల పొట్టకొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. క్రమంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తున్న విషయాన్ని ఇంటింటికీ తెలియజేయాలని లక్ష్మారెడ్డి కోరారు. గాంధీజీ పేరును మళ్లీ ఉపాధి హామీకి కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రతీ పేదవాడికి పని కల్పించే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారు జాతీయ ఉపాధి హామీ పథకం తెచ్చారని కే ఎల్ ఆర్ గుర్తు చేశారు. రాష్ట్రాల హక్కులు, సర్పంచుల అధికారాలను తగ్గించే కుయుక్తులకు బీజేపీ పాల్పడుతుందని కిచ్చెన్నగారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# గణతంత్ర వేడుకలకు ముస్తాబైన పెరేడ్ గ్రౌండ్



**బోయిన్‌పల్లి, జనవరి 25 (ప్రజా జ్యోతి):** గణతంత్ర దినోత్సవ వేడుకలకు సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ ముస్తాబవుతోంది. ఈ సందర్భంగా పెరేడ్ గ్రౌండ్‌లో జరుగం తున్న ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. వేడుకలకు హాజరయ్యే ప్రజల కోసం సీటింగ్ అరెంజ్‌మెంట్లు, ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు. పెరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హరి చందనా దాసరి శనివారం పరిశీలించారు. ముఖ్యంగా వీవీఐపీ, వీఐపీ సీటింగ్ ఏర్పాట్లు, రాజకీయ ప్రముఖుల గ్యాలరీలు, వీవీఐపీ--వీఐపీ ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. అలాగే గణతంత్ర వేడుకలకు వచ్చే వీవీఐపీ వాహనాల పార్కింగ్, సామాన్య ప్రజల వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను కూడా ఆమె పరిశీలించి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా, రిపబ్లిక్ డే వేడుకల సం దర్భంగా పెరేడ్ గ్రౌండ్?లో నిర్వహించనున్న సైనిక పెరేడ్‌కు త్రివిధ దళాలకు చెం దిన సైనికులు, రాష్ట్ర పోలీసు బలగాలు రిహార్సల్స్ నిర్వహిస్తున్నాయి. భద్రతా ఏర్పాట్లతో పాటు పరేడ్ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించేలా ముందస్తు సన్నాహాలు చేస్తున్నారు.

# 'భూ' కబ్జా కేసులో నాన్ బేలబుల్ వారెంట్ జారీ

## - నిందితుడు మహమ్మద్ అలీముద్దీన్ కోసం పోలీసుల గాలింపు

**చేవెళ్ల, జనవరి 25 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని సర్వే నంబర్ 79 లోని భూమికి సంబంధించి భూకబ్జా కేసులో నిందితుడిపై కోర్టు నాన్?బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ) జారీ చేసింది. స్థానిక రైతుల నుంచి మహమ్మద్ షఫీయుద్దీన్ 2019లో 1 ఎకరం 13 గుంటల భూమిని కొనుగోలు చేశారు. ఈ పొలానికి రాకపోకల సౌకర్యార్థం ఉత్తరం నుంచి దక్షిణం దిశగా మట్టి రోడ్డు వేశారు. అనంతరం 2021 మే 10 న ఈ భూమిని కేసారం గ్రామానికి చెందిన కాసుల అంజన్ కుమార్ గౌడ్? కు అగ్రిమెంట్ చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్?కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మహమ్మద్ అలీముద్దీన్ 2021 డిసెంబర్ 22 న సుమారు 20 మంది వ్యక్తులతో కలిసి పొలంలోకి ప్రవేశించి, అక్రమంగా ఇనుప కంటైనర్?ను దించాడని ఆరోపణలు ఉన్నాయి. దీనిని అడ్డుకున్న అగ్రిమెంట్ హోల్డర్లతో వాగ్వాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న పట్టాదారు మహమ్మద్ షఫీయుద్దీన్ అదే రోజు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం పోలీసులు మహమ్మద్ అలీముద్దీన్‌పై ఎఫ్ఐఆర్ నెం. 608/2021 నమోదు చేసి, సీసీ నెం. 193/2022గా కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు విచారణకు హాజరు కాకపోవడంతో చేవెళ్ల జూనియర్ సివిల్ జడ్జి జనవరి 22 న నిందితుడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. మహమ్మద్ అలీముద్దీన్‌పై నార్సింగ్ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటికే పలు కేసులు ఉన్నట్లు సమాచారం. అలాగే, ఈ వ్యవహారంలో తనకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ మహమ్మద్ షఫీయుద్దీన్ 2022 ఫిబ్రవరి 11 న సైబరాబాద్ పోలీస్ కమిషనర్?కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



# గ్యార్మీ వేడుకల్లో పాల్గొన్న మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, జనవరి 25 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ చౌరస్తా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం కూకట్ పల్లి ఐడియల్ చెరువు వద్ద నిర్వహించిన గ్యార్మీ వేడుకలకు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తూము మనోజ్, గౌస్, సమీర్, అహ్మద్, ఆమేర్, అఫ్రోజ్, నాని, అన్వూ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు వరంగా మారిన సీఎంఆర్ఎఫ్

**- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**



**తలకొండపల్లి జనవరి25 (ప్రజాజ్యోతి):** సీఎంఆర్ఎఫ్ పేదలకు ఎంతో మేలును చేకూర్చుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన బి. మధుసూదన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందారు . అనారోగ్య కారణాల వల్ల ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న లబ్ధిదా రుడు ఆర్థిక సాయం కోసం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా ఇట్టి విషయంలో ముఖ్యమంత్రి సహా యనిధి నుండి రూ. 50వేల రూపాయల చెక్కు మంజూరు చేయబడింది. హైదరా బాదులోని ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం అందజేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ... ముఖ్యమంత్రి సహాయనిధిని అందరూ వినియోగించుకోవాలని సూచించా రు. సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఎంతో మేలు కలుగుతుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిచ్య నాయక్?, రవి కిరణ్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వంగ మధుసూదన్ మరణం బీజేపీకి తీరని లోటు

**"పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి, అంత్యక్రియల్లో పాల్గొన్న మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ వంగ మధుసూదన్ రెడ్డి ఆకస్మిక మరణం బీజేపీకి తీరని లోటు. అతితక్కువ కాలంలోనే ఈ ప్రాంత ప్రజల విశ్వాసాన్ని పొంది, ప్రజలకు ఒక మంచి నాయకుడిగా ఎదిగిన వాడు వంగ మధుసూదన్ రెడ్డి చాలా తక్కువ కాలంలోనే అంత్యంత సన్నిహితుడు అయ్యారు. ఎంత త్వరగా దగ్గరయ్యాడో అంత త్వరగా దూరం అయ్యాడు. చిన్నవయసులోనే ప్రజాధారణ పొందిన వ్యక్తి మధు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం అత్యంత బాధాకరం. మంచి భవిష్యత్తు ఉన్న మధుసూదన్ రెడ్డి మరణం వ్యక్తిగతంగా నాకు భారతీయ జనతా పార్టీకి తీరని లోటు. ఆయన అంకితభావంతో పార్టీకి చేసిన సేవలు మరువలేనివి. ఆయన ఆత్మకు శాంతిని కలిగించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మధుసూదన్ కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు




**చేవెళ్ల జనవరి 25(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జనవరి 25 న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అధ్యాపకులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రసంగాలు, క్విజ్ పోటీలు, పోస్టర్ ప్రదర్శనలు ద్వారా ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంచారు. ఓటు హక్కు వినియోగం ద్వారా దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్ర ముఖ్యమని యువత తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు కీలకమని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఏ. కవిత, ఎన్. విజయలక్ష్మి, రమేష్‌బాబు, తులసి, విష్ణు ప్రియ గెస్ట్ ఫ్యాకల్టీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం

**- స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి పులకించిన భక్తజనం**

**- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వేద పండితులు**







**తలకొండపల్లి జనవరి25 (ప్రజాజ్యోతి):** చెన్నకేశవస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, భక్తి భావంతోనే ప్రజలకు ముక్తి లభిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా నిర్వహించారు. ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి కళ్యాణం కన్నుల విందువుగా కొనసాగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆలయ పూజారులు పూర్ణ కుంభముతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్న కేశవుడి కళ్యాణాన్ని పచ్చని మామిడి తోరణాలు బాజా భజంత్రీలతో వేద బ్రాహ్మణులు రామ శంకర శర్మ, ఆంజనేయ శర్మ, వెంకటేశ్వర శర్మ, శ్యామ్ శర్మ, శ్రీనివాసామూర్తి శర్మ, పట్టాభి రామశర్మల మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పుణ్య దంపతులు ఏమిరెడ్డి ప్రియాంక పాండురంగారెడ్డి, ఏమిరెడ్డి గౌరీ శ్రీనివాసరెడ్డిలు స్వామివారి కళ్యాణంలో కూర్చుని శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వార్లకు పట్టువస్త్రాలు సమర్పించి భక్తి శ్రద్ధలతో కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. ఆలయ ప్రాంతంలో స్వామి వారి కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. చెన్నకేశవస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, భక్తి భావంతోనే ప్రజలకు ముక్తి లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. దైవ సంకల్పం ఎంతో గొప్పదని, గ్రామాలలో ప్రజలందరూ స్నేహ భావంతో మెలుగుతూ అందరూ కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు శ్యాంసుందర్ గుప్తా, డిసిసి కార్యదర్శి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, చుక్కాపూర్ గ్రామ ఉప సర్పంచ్ లావణ్య శ్రీనివాస్, నాయకులు ఏమి రెడ్డి రంగారెడ్డి, మధుసూదన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఏరువ రాజలింగం, చంద్ర కుమార్, రాజేష్, సురెందర్ రెడ్డి, కుమార్ యాదవ్, కుమ్మరి రఘు, మాకం నరసింహులు, యాదయ్య, చీపునుంతల మాజీ సర్పంచ్ రఘుపతి, మధు, నిరంజన్, మహేష్, రాఘవేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పెద్దయ్య గౌడ్ గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాల కోసం వదిలిన స్థలాన్ని ఆక్రమిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

**- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**





**కూకట్ పల్లి, జనవరి 25 (ప్రజా జ్యోతి) :** ప్రజోపయోగం కోసం వదిలిన ప్రతి గజం స్థలాన్ని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని వసంత నగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ లో కబ్జాకు గురైన సుమారు ఎకరం స్థలాన్ని హైడ్రా గత శుక్రవారం తిరిగి స్వాధీనం చేసుకుంది. గత ప్రభుత్వంలోని నాయకులు, కొంతమంది గుండాలు పార్కు స్థలాన్ని కబ్జా చేసి రూములు వేసి దొంగ డాక్యుమెంట్లు సృష్టించారు. దీనిపై కాలనీవాసులు ఎన్నిసార్లు గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. ఈ సమస్యను స్థానికులు రమేష్ కి విన్నవించడంతో ఆయన సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే పార్కుస్థలాన్ని కాపాడాలని అధికారులను ఆదేశించడంతో హైడ్రా చర్యలు తీసుకుని కబ్జాలను తొలగించి స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయడం జరిగింది. దీనిపై స్థానికుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. ఆదివారం పార్క్ వద్ద సమావేశం ఏర్పాటు చేసి రమేష్ ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. పార్కు స్థలాన్ని రక్షించేందుకు తమకు అండగా నిలిచినందుకు అభినందించారు. కాలనీలోని మౌలిక సమస్యలను వారు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతోపాటు 94 ఎకరాల గోపాల్ నగర్ లేఔట్ లో ఉండాల్సిన మరో రెండు పార్కు స్థలాలు సైతం కబ్జాకు గురి అయ్యాయని వాటిని కూడా హైడ్రా సహాయంతో తొలగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ స్థలాలు, పార్కులు, చెరువులు, కుంటలు కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఇందుకు నల్లచెరువు, సున్నం చెరువు సాక్ష్యం అన్నారు. అంతకు ముందు కెపిహెచ్బి కాలనీ సిక్స్ పేస్ పరిధిలోని అబ్దుల్ కలాం పార్కును రమేష్ స్థానికులతో కలిసి సందర్శించారు. పార్కును పరిశీలించి అక్కడ అవసరమైన ఏర్పాట్లను చేస్తామని హామీ ఇచ్చారు. పార్కు నిర్వాహకులను అభినందించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు వినోద్ ఆయా పార్కుల్లో ప్రజలు కూర్చునేందుకు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ప్రవీణ్ కుమార్, అప్పారావు, గంధం రాజు, చవ్వ శ్రీనివాస్, వినోద్ కుమార్, కిల్లరి శ్రీనివాస్, అరవింద్ రెడ్డి, రామారావు, రాజుగారు, సంధ్యా, రజిత, గోపాల్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ చైతన్య, శివారావు, సునీల్ రెడ్డి, కిరణ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగండ్ల హుడా లేఔట్‌లో తారు రోడ్డు పనుల పరిశీలించిన సత్యనారాయణ రావు

**శేరిలింగంపల్లి, జనవరి 25 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా లేఔట్?లో రాక్ గార్డెన్ నుంచి ఎస్?బీఐ మెయిన్ రోడ్డు వరకు హెచ్ఎండిఏ నిధులతో చేపడుతున్న తారు రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని కాంట్రాక్టర్?కు ఆయన సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వేగంగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ముస్తాక్, ప్రభాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు, రాములు గౌడ్, అనిల్ కుమార్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ చెరువు వలన దోమలతో బెంబేలెత్తుతున్న స్థానిక ప్రజలు

**-దోమలవలన మలేరియా, డెంగ్యూతో రోగాల బారిన పడుతున్నాం**
**-డ్రోన్ సహాయంతో చెరువు పరిసర ప్రాంతాలలో దోమల నివారణ చర్యలు చేపట్టిన కాలనీవాసులు**



**కూకట్ పల్లి, జనవరి 25 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు పై స్థానికంగా ఉన్న కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు దోమలపై దండయాత్రను ప్రకటించారు. దీనిలో భాగంగా సొంత ఖర్చులతో చెరువు పరిసరాలు మొత్తం డ్రోన్ సహాయంతో నివారణ చర్యలను చేపట్టారు. భవ్యాస్ తులసి వనం, నవోదయ కాలనీ, మాధవి నగర్, జయనగర్, రామ్ కి విల్లాస్, శిల్పా బృందావనం కాలనీలో ఉండే ప్రజలందరూ జేఏసీగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం అయితే చాలు విపరీతంగా ఇండ్లలోకి చేరి దోమలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, డెంగ్యూ మలేరియా వ్యాధులు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. అధికారులకు ఎంత చెప్పినా పట్టించుకోవడంలేదని అనేక ఫిర్యాదులు చేస్తే చెరువులోకి మురుగునీరు రాకుండా చేశారే తప్ప దోమల నివారణ చేయకుండా వదిలేశారని అందుకనే తమందరం కలిసి జేఏసీగా ఏర్పడి సొంత నిధులతో ఈ చర్యలు చేపట్టామని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఈ చెరువు అభివృద్ధి చేసేందుకు సి. ఎస్. ఆర్ కింద భవ్యస్ ఆనంద్ ప్రసాద్ సిద్ధంగా ఉన్నారని, సరైన బౌండరీలను ఏర్పాటు చేసి వారికి అప్పగిస్తే తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని కాలనీ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు.

# అంగరంగ వైభవంగా కోట మైసమ్మ అమ్మవారి బోనాలు ఉత్సవాలు

**- కోట మైసమ్మ అమ్మవారి బోనాలు ఉత్సవాల్లో పాల్గొన్న**
**- శ్రీ శివ గంగ రాజరాజేశ్వరి ఆలయ చైర్మన్ అల్లే కుమార్**



**మహేశ్వరం, జనవరి 25,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండల కేంద్రంలోని గడికోటలో కోట మైసమ్మ అమ్మవారికి ప్రతి సంవత్సరం శివరాత్రి ఒక నెల ముందు శివగంగ ఆలయం కమిటీ చైర్మన్ అల్లెకుమార్. గ్రామ పెద్దలు గ్రామస్తుల ఆధ్వర్యంలో కోట మైసమ్మకు బోనాలు అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగ శివగంగ రాజరాజేశ్వరి అమ్మవారికి బోనాలు సమర్పించి ఆలయం నుం డి గడికోట దగ్గరికి బోనాలు ర్యాలీగా వచ్చి బొడ్రాయి చుట్టూ తిరిగి కోట మైసమ్మ అమ్మ వారి కి బోనాలు సమర్పించారు. గ్రామాన్ని చల్లగా చూడాలని అలాగే శివరాత్రి జాతర అ ంగరగా వైభవంగా జరగాలని అమ్మవారికి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అల్లెకటమారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనాటి నుండి ఈనాటి వరకు ఆనవాయితీగా అమ్మవారి బోనాలు నిర్వహిస్తామని బోనాలు నిర్వహించిన అనంతరం మహేశ్వరంలో ఉన్న శ్రీ శివ గంగ రాజరాజేశ్వరి రాజేశ్వర స్వామి ఆలయం లో ఉన్నటువంటి శివరాత్రి జాతర సందర్భంగా ఆలయం ముస్తాబు పనులు నిర్వహించడం జరుగుతుంది. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి మండలాల నుండి అధిక సంఖ్య లో భక్తులు వస్తారు కనుక ఎవరికి ఏ ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని చైర్మన్ అల్లే కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మురళీ కృష్ణ, గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు. గ్రామస్తులు మహిళలు ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాలను విజయవంతం చేశారు.



# సైబరాబాద్ లో వీకెండ్ -స్పెషల్ డ్రంక్ డ్రైవ్ 296 మందిపై కేసులు

**శేరిలింగంపల్లి, జనవరి 25 (ప్రజాజ్యోతి):**
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్?లో భాగంగా మొత్తం 231 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 231 ద్విచక్ర వాహనదారులు, 17 ఆటోలు, 47 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్? ఆల్కహాల్? కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే – 259 మంది ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 26 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 11 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్? సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్? పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్? 105 (కల్పబుల్? హోమిసైడ్? నాట్? అమౌంటింగ్? టు మర్డర్?) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం



ఉంది. గత వారం (19.01.2026--24.01.2026)లో మొత్తం 215 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 05 మందికి జరిమానా, జైలు శిక్ష, 08 మందికి జరిమానా,సోషల్ సర్వీస్, 202 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి

**- ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయం**
**- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, జనవరి 25 (ప్రజా జ్యోతి) :** మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు నిర్వహించుకుని వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యంగా ఉండగలుగుతారని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బాలాజీ నగర్ డివిజన్, కైతలాపూర్ రాఘవేంద్ర సొసైటీ కమ్యూనిటీ హాల్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ, సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం, వసుంధర ఆస్పటల్ వారి సహకారంతో హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి కుకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బండి రమేష్ కి బస్తీ సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తూము మనోజ్, రాఘవేంద్ర సొసైటీ అధ్యక్షురాలు కైలా, యూత్ కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా సుశీల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మహేష్, బస్తీ సభ్యులు రూప, స్వామి గౌడ్, బీరప్ప, లక్ పతి, వెంకటేష్, సతీష్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదల సోంతింటి కల నేరవేస్తున్న ఉప్పల ట్రస్ట్



**తలకొండపల్లి జనవరి25 (ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో నిరుపేదల ఇండ్ల నిర్మాణం కోసం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో లబ్దిదారులకు సిమెంట్ బస్తాలను గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం ఆదివారం అందజేశారు. గ్రామంలోని నిరుపేదలు లక్నమోనీ యాదమ్మ, లక్నమోనీ జయమ్మ,చిల్కం శాంతమ్మ,కోడెల వెంకటమ్మలు ఇటీవల ఇండ్ల నిర్మాణం చేపట్టారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా నిర్మాణం పనులు సకాలంలో పూర్తి కాక ఇబ్బందులు పడుతున్న విషయం గ్రామానికి చెందిన ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డికి తెలపడం జరిగింది. లబ్దిదారుల ఇబ్బందులను శ్రీనివాస్ రెడ్డి ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన వెంకటేష్ లబ్దిదారుల ఇండ్ల నిర్మాణం పూర్తి కోసం సిమెంట్‌ను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో అందించారు. తమ ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించిన వెంకటేష్ కు నిరుపేద కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్నమోనీ మల్లేష్,ఉప సర్పంచ్ లావణ్యశ్రీనివాస్,వార్డు సభ్యులు దుగ్గాపురం శివుడు,గుద్దేటి విష్ణు,గ్రామస్తులు గుమ్మకొండ మల్లారెడ్డి,టీ .మల్లయ్య, బాలమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తలకొండపల్లి జనవరి25 (ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామానికి చెందిన దర్వుల మైసయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల పరమపదించారు. గ్రామ జర్నలిస్ట్ నాయకులు దర్వుల శంకర్ ద్వారా ఆదివారం విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 3వేల రూపాయలు గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ నాయకులు దర్వుల శంకర్,మాజీ ఉపసర్పంచ్ నరేష్ రాజ్,మాజీ సర్పంచ్ దర్వుల మల్లమ్మ నర్సయ్య,గ్రామపంచాయతీ సభ్యులు దర్వుల యాదయ్య,రజనీకాంత్,నాయకులు దర్వుల చెన్నయ్య ,అక్కలఅంజయ్య గౌడ్,గోపాల్, పాండు ,సంతు,నరసింహ,గణేష్,విజయ్,చిరంజీవి,సంపత్,రాజు, రవి తదితరులున్నారు.

# ఆత్మీయ సోదరుడు కి తుది వీడ్కోలు

## టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** అకాల మరణం పొందిన చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి భౌతికకాయనికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ నివాళులర్పించారు. కార్మెన్ ఘాట్ లోని వారి నివాసానికి వెళ్లి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పాడే మోసిన మధుయాష్కి అంతిమయాత్రలో పాల్గొన్నారు. భూపేష్ గుప్తా నగర్ లోని స్మశాన వాటికలో జరిగిన దహన సంస్కారాల్లో పాల్గొని.. ఆత్మీయ సోదరుడు మధుసూదన్ రెడ్డి గారికి తుది వీడ్కోలు పలికారు.

# చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి జనవరి25 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామపంచాయతీలోని రామకృష్ణపురం గ్రామానికి చెందిన పులికంటి రాజు ప్రమాదపు వత్తు రేకుల ఇంటి మీద ?నుండి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. పులికంటి రాజు హైదరాబాదులోని అవేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అవేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పులికంటి రాజును ఆదివారం పరామర్శించారు? .వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా రూ. 20 వేల రూపాయలు అందించడం జరిగింది. అలాగే పోతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి రూ. 5వేలు,సింగిరెడ్డి ఎలమందరెడ్డి రూ. 5వేలు,దొండేటి ఎలమందరెడ్డి రూ. 5వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,పోతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,సింగిరెడ్డి ఎలమందరెడ్డి,దొండేటి రాజు,రబ్బానీ తదితరులున్నారు.

# ప్రశ్నించే గొంతుక మూగబోయింది

## వంగ మధుసూదన్ కు ఘన నివాళులు

## "జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బైరమల్ గూడా హరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయ వ్యవస్థాపకులు, చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి అకాల మరణం ఎల్బీనగర్ రాజకీయ రంగానికి, ముఖ్యంగా భారతీయ జనతా పార్టీకి తీరని లోటని ఈ విషాదకర సందర్భంలో మన్సూరాబాద్ చౌరస్తాలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి బిజెపి డివిజన్ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజల సేవే తన జీవిత లక్ష్యంగా మలచుకున్న మహనీయుడు వంగ మధుసూదన్ రెడ్డి గారని సొంత నిధులతో అయ్యప్ప స్వా మి దేవాలయాన్ని నిర్మించి భక్తుల హృదయాల్లో దేవుడిలా నిలిచారని అన్నారు. ప్రజా సమస్యల పై కౌన్సిల్‌లో గర్జించిన ఆ గళం నేడు మూగబోవడం తీరని వేదన అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలను తనవిగా భావించి, నిస్వార్థంగా సేవలు అందించిన మహా నాయకుడని ఎప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారని వారు ఈ సందర్భంగా అన్నారు

# వికసించిన తెలుగు పద్మాలు!

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను (2026) ప్రకటించింది. వీరిలో ఇద్దరు తెలుగు వారు ఉండడం విశేషం. హైదరాబాద్ కు చెందిన డాక్టర్ కుమార స్వామి తంగరాజ్, తెలంగాణకు చెందిన రామ్ రెడ్డి మామిడి పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు. కుమార స్వామి తంగరాజ్ సీసీఎంబీ శాస్త్రవేత్త కాగా, రామ్ రెడ్డి పశుసంవర్ధక పాడి పరిశ్రమలో గణనీయమైన కృషి చేశారు. లి పాడి పరిశ్రమలో పరిమళించిన ప్రతిభ పశుసంవర్ధక, పాడి పరిశ్రమ రంగ అభివృద్ధికి... ప్రత్యేకించి సహకార సంఘాల నేతృత్వంలో గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించడంలో మార్గదర్శక కృషికి గుర్తింపుగా తెలంగాణకు చెందిన మామిడి రామ్ రెడ్డికి 2026 సంవత్సరానికి పద్మశ్రీ పురస్కారం లభించింది.రైతు కేంద్రిత అభివృద్ధికి పాటుపడే మామిడి రామ్ రెడ్డి... పశు సంవర్ధకం, పాడి పరిశ్రమలో సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. గ్రామీణ వర్గాలకు స్థిరమైన జీవనోపాధిని కల్పించారు. ఆయన దార్శనికత, నాయకత్వం ద్వారా సమష్టి వృద్ధి, న్యాయమైన మార్కెట్ అవకాశాలు, రైతులకు ఆర్థిక స్థిరత్వం కల్పించడంలో సహకార సంస్థలు ప్రభావవంతమైన వేదికలుగా మారాయి. సహ వికాస స్థాపకులుగా ఆయన సంస్థాగత పారదర్శకత, ఆర్థిక క్రమశిక్షణపై ప్రధానంగా దృష్టి సారిస్తూ పాల దిగుబడిని మెరుగుపరిచే స్థిరమైన సహకార సంస్థలను స్థాపించి, వాటిని పెంపొందించారు. ఆయన ప్రయత్నాలు ఉత్పత్తికి మించి విస్తరించాయి. సామర్థ్యాలను పెంపొందించడానికి ఆయన అత్యంత ప్రాధాన్యమిచ్చారు. రైతులకు పశువుల నిర్వహణ, పాడి కార్యకలాపాలు, ఆర్థిక నిర్వహణలోనూ శిక్షణనిచ్చి, దీర్ఘకాలిక స్వావలంబనకు అవసరమైన నైపుణ్యాలను సమకూర్చేందుకు రామ్ రెడ్డి ఎంతగానో కృషి చేశారు. ముఖ్యంగా మామిడి రామ్ రెడ్డి మహిళల నేతృత్వంలోని సహకార సంస్థలను నిరంతరం ప్రోత్సహించారు. నిర్ణయం తీసుకోవడంలో, ఆర్థిక కార్యకలాపాల్లో మహిళలు ఎక్కువగా పాల్గొనడాన్ని ప్రోత్సహించారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు గ్రామీణ మహిళలకు ఆదాయ అవకాశాలను పెంచడంలో, సహకార విధానంలో వారి పాత్రను బలోపేతం చేయడంలో ఎంతగానో సహాయపడ్డాయి. దార్శనిక నాయకుడిగా పేరున్న మామిడి రామ్ రెడ్డి కృషి తెలంగాణ అంతటా గ్రామీణ జీవనోపాధిపై శాశ్వత ప్రభావాన్ని చూపింది. పశుసంవర్ధక, పాడి పరిశ్రమల్లో సమ్మిళిత అభివృద్ధి, సుస్థిర వృద్ధికి జీవితాంతం కృషి చేసిన ఆయన నిబద్ధతకు పద్మశ్రీ పురస్కారం మంచి గుర్తింపుగా నిలుస్తుంది. లి జన్యశాస్త్రంలో ఎనలేని కృషిమానవ జన్యుశాస్త్రం, జనగణన జన్యుశాస్త్రం (పాపులేషన్ జెనోమిక్స్) రంగాల్లో చేసిన అసాధారణ కృషికి గాను తెలంగాణకు చెందిన ప్రముఖ జన్యుశాస్త్రవేత్త డాక్టర్ కుమారస్వామి తంగరాజ్?కు పద్మశ్రీ పురస్కారం లభించింది. భారతదేశ జన్యు చరిత్రపై అవగాహన, ప్రజారోగ్యంపై దాని కీలక ప్రభావాలను పూర్తిగా మార్చేసిన మూడు శాబ్దాల అద్భుతమైన పరిశోధనలకు ఈ అవార్డు గుర్తింపుగా నిలుస్తుంది. భారతీయ జనాభా విషయంలో జన్యు నిర్మాణంపై చేసిన అగ్రగామి అధ్యయనాలకు గాను డాక్టర్ తంగరాజ్ అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు.









భారతీయులందరిలో లోతైన ఉమ్మడి పూర్వీకత ఉందని ఆయన చేసిన కీలక పరిశోధనలు నిరూపించాయి. ఆఫ్రికా నుంచి భారత ఉపఖండానికి ఆది మానవుల వలసలపై బలమైన జన్యు ఆధారాలను ఇవి అందించాయి. ఈ ఫలితాలు మానవ పరిణామం, జనాభా వైవిధ్యంపై జరుగుతున్న అంతర్జాతీయ అధ్యయనాలలో భారత్?ను ఒక ప్రధాన కేంద్రంగా నిలబెట్టాయి. మానవ మూలాలను గుర్తించడమే కాకుండా వ్యాధుల బారిన పడే అవకాశంపై జనగణన జన్యుశాస్త్రం ఏ విధంగా ప్రభావం చూపుతుందన్న విషయాన్ని అర్థం చేసుకోవడంలో డాక్టర్ తంగరాజ్ కృషి ఎంతగానో తోడ్పడింది. విభిన్న వర్గాల్లోని జన్యు వైవిధ్యాలను ఆరోగ్య ఫలితాలతో అనుసంధానించడం ద్వారా ఆయన పరిశోధన భారత్‌లో ప్రిసిషన్ మెడిసిన్, నివారణ ఆరోగ్య సంరక్షణ వ్యూహాలకు శాస్త్రీయ పునాది వేసింది. అనేక జాతీయ జీనోమ్ కార్యక్రమాలలో కీలక భాగస్వామిగా ఉన్న డాక్టర్ తంగరాజ్.. దేశ జన్యు పరిశోధన వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. జీనోమ్ మ్యాపింగ్ కార్యక్రమాలు, అరుదైన వ్యాధులకు సంబంధించిన మిషన్లలో ఆయన నాయకత్వం.. సంక్లిష్టమైన జన్యుపరమైన సమాచారాన్ని ప్రజారోగ్య ప్రణాళిక, విధాన రూపకల్పనకు ఉపయోగపడేలా మార్చడంలో సహాయపడింది. పరిశోధన ద్వారా దేశ నిర్మాణానికి, అత్యున్నత శాస్త్రీయ ప్రమాణాలకు డాక్టర్ కుమారస్వామి తంగరాజ్ అందించిన నిరంతర నిబద్ధతను ఈ పద్మశ్రీ అవార్డు గుర్తిస్తుంది. మానవ మూలాల జ్ఞానాన్ని నేటి ఆరోగ్య సంరక్షణ సవాళ్లతో అనుసంధానించే 'జన్యుశాస్త్ర ఆధారిత ప్రజారోగ్య వ్యవస్థ' దిశగా భారత్? సాగిస్తున్న ప్రయాణానికి ఆయన సహకారం నిరంతరం మార్గనిర్దేశం చేస్తూనే ఉంటుంది.

# నేరస్తుల పాలిట సింగం

## -సంచలనమైన కేసులను చేదింపు

## -ద్విచక్రవాహనంపై గస్తీ చేస్తుండగా బుల్లెట్ దొంగల గుర్తింపు

## -డిఐ కిరణ్ పనితీరు భేష్ అంటున్న స్థానికులు

**మేడ్చల్, జనవరి 25 (ప్రజాజ్యోతి):** మంచి వాళ్లకు కిరణ్, నేరస్తులకు మాత్రం ఈయన సింగం అనే చెప్పాలి. మేడ్చల్ పోలీసు స్టేషన్లో డిటెక్టివ్ ఇన్స్పెక్టరుగా విధులు నిర్వహిస్తున్న కిరణ్ గత సంవత్సర కాలంగా కొనసాగుతున్న బుల్లెట్ వాహనాల చోరీ కేసును చాకచక్యంగా తన బృందంతో కలిసి చేదించారు. అంతేకాక గతంలో నమోదైన చైన్ స్నాచింగ్, సంచలనమైన ఆటోల దొంగతనానికి సంబంధించిన కేసులను సైతం చేదించి నిందితులను కటకటాల్లోకి నెట్టారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 108పైగా ఆటోలు చోరీ జరిగిన కేసును దర్యాప్తు చేపట్టిన కిరణ్ బృందం నిజాంబాద్ జిల్లాకు చెందిన ఈ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించి, మహారాష్ట్రలోని కిన్వత్ లో నిందితులను పట్టుకొని సుమారు 20కి పైగా ఆటోలను రికవరీ చేశారు. గత ఐదు నెలల కాలంలో నేర విభాగానికి సంబంధించిన కేసులను తనదైన శైలిలో పరిష్కరించి నిత్యం బాధితులకు న్యాయం చేకూర్చే ప్రయత్నం చేస్తున్నారు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కిరణ్. కుత్బుల్లాపూర్ డిసిపి నంద్యాల కోటిరెడ్డి మార్గదర్శకత్వంలో మేడ్చల్ ఏసిపి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కిరణ్ మేడ్చల్ నేర విభాగం పోలీసులు నేరస్తుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. అంతేగాక అందిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం చేకూర్చలా విస్తృతంగా పనిచేస్తున్నారు.

**పరిగెత్తించినా.. పట్టుకున్నాడు!**

పోలీసుల అదుపులో నుండి నేరస్తులు తప్పించుకోవడం అరాకొర జరుగుతూనే ఉంటాయి. కానీ తప్పించుకున్న నిందితులను, పలు సందర్భాల్లో పోలీసులు పట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. కానీ డిఐ కిరణ్ మాత్రం తప్పించుకొని పారిపోతున్న నిందితుడిని రైలు పట్టాలపై పరిగెత్తి పట్టుకున్నారు. 2025లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని దుండిగల్ పోలీస్ స్టేషన్లో నమోదైన 25 లక్షల అటెన్షన్ డైవర్షన్ కేసు విషయంలో నిందితుడు ఖయ్యూంను పారిపోతుండగా డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కిరణ్ రైలు పట్టాలపై సుమారు మూడు కిలోమీటర్ల మేర సినీ పక్కీలో చేదించి పట్టుకున్నారు. ప్రస్తుతం ఉన్న స్మార్ట్ పోలీసింగ్ లోనూ, ఫిట్నెస్ మైంటైన్ చేయడం ఇలాంటి సందర్భాల్లో ఉపయోగకరంగా ఉంటు ందని డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కిరణ్ తెలిపారు.



**సంచలనమైన బుల్లెట్ వాహన చోరీ కేసు చేదింపు!**

మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత సంవత్సరం కాలంగా కొనసాగుతు న్నట ు వంటి బుల్లెట్ వాహనాల సంచలన చోరీ కేసును సైతం డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కిరణ్ అలాగే నేర విభాగం బృందం ప్రదీప్, భీమేష్, శ్యామ్ చౌహన్, నరసింహారెడ్డిల సహకారంతో కేసును చేదించారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేఎల్ఆర్ వెంచర్ లో డిఐ కిరణ్ ద్విచక్ర వాహనంపై గస్తీ నిర్వహిస్తున్న సమయంలో బుల్లెట్ వాహనంపై వెళ్తున్న నిందితుడిని అనుమానాస్పదంగా గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా ఏమీ చేయలేక నిందితుడు బుల్లెట్ వాహనాల చోరీపై పెదవి విప్పాడు. ఈ కేసులో ఇద్దరని డిఐ కిరణ్ ఆయన బృందం అరెస్టు చేయగా ఇదే కేసులో మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. అదుపులోకి తీసుకొని వారిని విచారించగా బుల్లెట్ వాహనాల దొంగతనాలను నిందితులు అంగీకరించారు. స్నేహితుల వద్ద నుండి 12 రాయల్ ఎన్ఫీల్డ్ వాహనాలు, ఐదు పల్సర్ బైకులు, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని శనివారం రిమాండ్ కు తరలించారు. సుమారు 48 నీరపురితమైన కేసులలో ఉన్న నిందితులను పట్టుకున్న డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కిరణ్ ను పలువురు పోలీసు ఉన్నతాధికారులు ప్రశంసలు కురిపిస్తున్నారు. బుల్లెట్ వాహనాల చోరీ కేసును చేదించిన నేర విభాగం పోలీసుల పనితీరును స్థానిక ప్రజలు భేష్ అంటున్నారు.

# తిరుమలగిరి సూర్యభగవాన్ ఆలయంలో రథసప్తమి మహోత్సవం ఘనంగా నిర్వహణ

### - వేలాదిగా తరలివచ్చిన భక్తులు -- లక్షకు చేరిన దర్శనాలు







**బోయిన్ పల్లి, జనవరి 25 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని తిరుమలగిరిలో ఎంతో ప్రసిద్ధి చెందిన సూర్య భగవాన్ ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నా రు. ఉదయం స్వామివారికి మహా సౌర హోమం, సూర్య నమస్కారం, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రథసప్తమి ఆదివారం రోజున రావడంతో భక్తుల రద్దీ భారీగా పెరిగి సుమారుగా లక్ష మంది వరకు దర్శించుకున్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుక మల్లికార్జున్, బి.ఎన్. శ్రీనివాస్, బోయిన్?పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మురళి ముదిరాజ్ తదితరులు స్వామివారి దర్శనం చేసుకొని ప్రత్యేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారతదేశంలో సూర్య భగవాన్‌కు అతి అరుదైన రెండవ దేవాలయం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని తిరుమలగిరిలో ఉండటం అందరికీ గర్వకారణమని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో అధికారులతో సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేశారని తెలిపారు. భక్తులకు మజ్జిగ, తాగునీరు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. అయితే ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు క్యూ లైన్లలో భక్తులు ఎక్కువసేపు నిలబడాల్సి రావడంతో కొంత అసహనం వ్యక్తమైంది. వచ్చే ఏడాది నుంచి దర్శనం త్వరగా జరిగేలా మరిన్ని మార్పులు చేయాలని ఆలయ కమిటీ సభ్యులు, అధికారులను భక్తులు కోరారు.

# మేడ్చల్ మల్కాజిగిరి కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిస్కౌంట్ బోర్డ్ ల తొలగింపు





**ఉప్పల్ ,....... జనవరి 25:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ తరపున కొన్ని చైన్ లింక్ మెడికల్ షాపుల ముందు డిస్కౌంట్ బోర్డులను ప్రదర్శిస్తు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న డిస్కౌంట్ బోర్డులను తొలగించే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇలాంటి డిస్కౌంట్ బోర్డుల వల్ల చిన్నచిన్న మెడికల్ షాపుల యజమానులు నష్టపోతున్నారు కావున ఇందులో భాగంగా ఉప్పల్ మరియు రామం తపూర్ ,నాగోల్ ఏరియా మెడికల్ షాపుల యజమానులు స్వచ్ఛందంగా పాల్గొని ప్రజల కు అవగాహన కల్పిస్తూ పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి ఆయా డిస్కౌంట్ బోర్డులను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యుల తో పాటు అసోసియేషన్ ప్రెసిడెంట్ జి వేణుగోపాల్ శర్మ, సెక్రెటరీ తిరుమలరెడ్డి, ట్రెజరర్ నాగరాజు మరియు ఉప్పల్, రామంతపూర్, నాగోల్ కు సంబంధించిన అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

### - తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి



**మహేశ్వరం, జనవరి 25, (ప్రజా జ్యోతి)** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారు కాంగ్రెస్ పార్టీలోకి వస్తానంటే నేను వద్దన్నాను అంటూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆదివారం విలేకరులకు అందజేసిన ఒక ప్రకటనలో ఆయన మహేష్ కుమార్ గౌడ్ తీరుపై నిప్పులు చెరిగారు. ? ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక, రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించలేక కాంగ్రెస్ ప్రభుత్వం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత నుండి దృష్టి మళ్లించడానికే ఇటువంటి అసత్య ప్రచారాలకు తెరలేపారని విమర్శించారు. తెలంగాణ జాగృతి త్వరలో రాజకీయ పార్టీగా అవతరించబోతున్న తరుణంలో, ఆ సంస్థకు వస్తున్న ప్రజాదరణను చూసి భయపడి మహేష్ కుమార్ గౌడ్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ? పార్టీని చక్కదిద్దుకోలేక, సొంత నాయకత్వాన్ని సమన్వయం చేయలేక సతమతమవుతున్న పీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను గమనించాలని హితవు పలికారు. బురద జల్లే రాజకీయాలు మానుకొని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ ఉనికి కోసమే ఆరాటం: ప్రజల అభిమానాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ, తన ఉనికిని కాపాడుకోవడానికి లేనిపోని అబద్ధాలను ప్రచారం చేస్తోందని, ఇలాంటి చౌకబారు విమర్శలను తెలంగాణ ప్రజలు నమ్మరని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతికి ఉన్న నైతిక బలాన్ని దెబ్బతీయాలని చూస్తే ఊరుకునేది లేదని, ఇకనైనా అర్థరహితమైన వ్యాఖ్యలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

# మృతుని కుటుంబానికి 25కే.జీల బియ్యం పంపిణీ



**తలకొండపల్లి జనవరి25 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన బంగారుగడ్డ అంజయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ ఆదివారం నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం వారికి తక్షణ సహాయంగా 25 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని సర్పంచ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అనిత విజయ్,వార్డు సభ్యులు రాజశేఖర్,నాయకులు జి. ముత్యాలు,గుండ్రతి జంగయ్య,మండల యాదగిరి,కోళ్ల రమేష్,కళ్యాణ్ కార్ సాయిరాం,ఎట్టి రాజు,కృష్ణయ్య యాదవ్,బిక్షపతి,బాల్ జంగయ్య తదితరులున్నారు.

# ఘనంగా తలకొండపల్లిలో చెన్నకేశవస్వామి రథోత్సవం

### - రథాన్ని లాగుతూ భక్తి భావాన్ని చాటుకున్న భక్తులు



**తలకొండపల్లి జనవరి25 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రములో స్వయంభువుగా వెలసిన చెన్నకేశవస్వామి,శ్రీదేవీ,భూదేవి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా నిర్వహించారు. ఆదివారం స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథసప్తమి పురస్కరించుకొని చెన్నకేశవస్వామి రథోత్సవం ఆలయ నిర్వహకులు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ రథోత్సవంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని రథాన్ని లాగుతూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అలాగే మహిళలు స్వామి వారికి నిండు? కుండలో నీళ్లు సాగపెడుతూ మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులు గోవిందా..గోవిందా అంటూ రథాన్ని ముందుకు లాగడంతో ఆ ప్రాంతం గోవింద నామస్మరణతో మార్మోగింది. రథోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎస్సై ఏ. శ్రీకాంత్ అధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్,ఆలయ కమిటీ అధ్యక్షులు జూలపల్లి యాదయ్య,ఉపాధ్యక్షులు మల్లేష్,ఆలయ ప్రధాన కార్యదర్శి తుమ్మ నరసింహ,మాజీ ఉప సర్పంచ్ పద్మ అనీల్,నాయకులు తిరుమని రవి గౌడ్,కుమార్,వెంకటేష్, పాపయ్య,రాములు, కృష్ణయ్య,జంగయ్య,నరసింహ, మల్లేష్ ,నవీన్ తదితరులు ఉన్నారు.

# చేవెళ్లలో ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు



**చేవెళ్ల జనవరి 25(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సి పాలిటీ కేంద్రంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్స వాన్ని శని వారం ఘనంగా నిర్వహించారు. "నా ఓటు -- నా భవిష్యత్తు" నినా దంతో అవగాహన ర్యాలీ చేపట్టగా, ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులు, విద్యా ర్థులు, పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజలకు అవ గాహన కల్పించి, సీనియర్ ఓటర్లను సత్కరించారు. అలాగే ఓటును బాధ్యతా యుతంగా వినియోగిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, సీఐ భూపాల్ శ్రీధర్ సంబంధిత అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తలకొండపల్లిలో చెన్నకేశవస్వామి రథోత్సవం

## -రథాన్ని లాగుతూ భక్తి భావాన్ని చాటుకున్న భక్తులు






**తలకొండపల్లి జనవరి25 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రములో స్వయంభువుగా వెలసిన చెన్నకేశవస్వామి,శ్రీదేవీ,భూదేవి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా నిర్వహించారు.ఆదివారం స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథసప్తమి పురస్కరించుకొని చెన్నకేశవస్వామి రథోత్సవం ఆలయ నిర్వహకులు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ రథోత్సవంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని రథాన్ని లాగుతూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.అలాగే మహిళలు స్వామి వారికి నిండు కుండలో నీళ్లు సాగపెడుతూ మొక్కలు చెల్లించుకున్నారు.భక్తులు గోవిందా. .గోవిందా అంటూ రథాన్ని ముందుకు లాగడంతో ఆ ప్రాంతం గోవింద నామస్మరణతో మార్మోగింది.రథోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వారికి ఎలాంటి ఇబ్బం టదులు కలుగకుండా ఎస్సై ఏ.శ్రీకాంత్ అధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. అనంతరం సాయం కాల సమయంలో చెన్నకేశవస్వామి,శ్రీదేవి,భూదేవి అమ్మవార్ల శోభయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్,ఆలయ కమిటీ అధ్యక్షులు జూలపల్లి యాదయ్య,ఉపాధ్యక్షులు మల్లేష్,ఆలయ ప్రధాన కార్యదర్శి తుమ్మ నరసింహ,మాజీ ఉప సర్పంచ్ పద్మ అనీల్,నాయకులు తిరుమని రవి గౌడ్,కుమార్,వెంకటేష్,లక్ష్మీకాంత్,పాపయ్య,కృష్ణ,రాములు,అంజనేయులు,కృష్ణయ్య, జంగయ్య,నరసింహ,మల్లేష్,నవీన్ తదితరులు ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో కారు బీభత్సం

## -మండల కేంద్రంలో పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
## - ఎస్సై మధు పైకి వేగంగా దూసుకెళ్లిన కారు
## - గత్యంతరం లేక కారు బానెట్ పైకి దూకిన ఎస్సై



**యాచారం, జనవరి 25 (ప్రజాజ్యోతి)**: డ్రంక్ అండ్ డ్రైవ్ లో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో పోలీసుల పైకి ఓ కారు దూసుకెళ్లి బీభత్సం సృష్టించిన ఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఎస్సై మధు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో విస్తృతంగా వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో యాచారం వైపు నిర్లక్ష్యంగా అతివేగంగా వస్తున్న స్విఫ్ట్ కారు (టీఎస్ 11 ఏ 8519) ఎస్సై మధు ఉన్న వైపు దూసుకు రావడంతో గత్యంతరం లేకపోవడంతో కారు బానెట్ (ఇంజన్ ను కప్పి ఉంచే లోహపు మూత) పై పడిపోగా కార్ డ్రైవర్ అలానే ముందుకు పోనిచ్చాడు. అప్పటికి కారు డ్రైవర్ మితిమీరిన వేగంతో మరో మోటార్ సైకిల్ ను ఢీకొట్టాడు. దాదాపు అర కిలోమీటర్ దూరం వెళ్ళాక ఎస్సై మధు కింద పడిపోవడంతో మోకాలికి, మోచేతికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన ఎస్సైని మాల్ పీపుల్స్ ఆస్పత్రి చికిత్స నిమిత్తం తరలించారు. ఇంతగా బీభత్సం సృష్టించిన కారును ఎట్టకేలకు ఖానాపూర్ వద్ద డ్రైవర్ కే శ్రీకర్, మరో వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఓటు హక్కు వినియోగంపై అవగాహన అవసరం

## - డీఆర్ఓ మంగిలాల్



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 25( ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని,18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి మంగిలాల్ అన్నారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆదివారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఓటర్లతో ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం నిర్వహించిన సమావేశంలో డీఆర్ఓ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ఎనిమిది మందికి ఎపిక్ కార్డులు అందజేశారు. 85 సంవత్సరాల నుంచి ఓటు హక్కు వినియోగిస్తున్న ఐదుగురు సీనియర్ సిటిజన్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో స్వీప్ అధికారి సత్తార్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, జిల్లా వైద్యాధికారి స్వర్ణకుమారి, డీపీఆర్ఓ చెన్నమ్మ, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ధారూర్ బస్టాండ్ లో అభివృద్ధి పనులు.

## -స్పీకర్ ప్రసాద్ కుమార్ సహకారంతో సీసీ రోడ్డు పనుల ప్రారంభం.



**ధారూర్ జనవరి 25(ప్రజా జ్యోతి)** తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి సహకారంతో ధారూర్ పట్టణంలోని బస్ స్టాండ్ ఆవరణలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 24 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దారూర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కిరణ్ కుమార్,మాజీ వార్డ్ మెంబర్ దావుద్, ఏఎంసీ డైరెక్టర్ పటేల్ అమరేశ్వర్,ఎస్.కె హషం,బుజయ్య గౌడ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...టౌన్ అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని,ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి లోటు ఉండదని తెలిపారు. బస్ స్టాండ్ పరిసర ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణంతో ప్రయాణికులకు, వ్యాపారులకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకం

## - బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి
## - యువ ఓటర్లను సన్మానించిన అనంత్ రెడ్డి



**చేవెళ్ల, జనవరి 25(ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరిం చుకొని చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువతను బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, యువత ప్రతి ఎన్నికలో బాధ్యతగా ఓటు వినియోగించాలని పిలుపునిచ్చారు. అలాగే రాజకీయ అవగాహన పెంచుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సూచించారు.

# వైభవంగా రథసప్తమి వేడుకలు



**చేవెళ్ల జనవరి 25(ప్రజా జ్యోతి):** రథసప్తమి సందర్భంగా చేవెళ్లలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారు సూర్య ప్రభ, శేష వాహనం, సింహ వాహనాలపై ఘనంగా ఊరేగించారు. ఈ ఊరేగింపును దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. గోవింద నామస్మరణతో వెంకటేశ్వర స్వామి ఆలయం మార్మోగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ పట్లోళ్ల శంకర్ రెడ్డికి ఘనంగా సన్మానించిన శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకుడు తలారి నరేందర్



**బషీరాబాద్ జనవరి 25 ప్రజా జ్యోతి** తాండూర్ నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ గా బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన పట్లోళ్ల శంకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు తలారి నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. గ్రామ సర్పంచ్ తలారి బసంత్ నారాయణ రెడ్డి పోచప్ప సుదర్శన్ మల్లేష్ శివకుమార్ నితిన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో ఆత్మ కమిటీ చైర్మన్ పట్లోళ్ల శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మ కమిటీ చైర్మన్ పదవి వచ్చినందుకు మా గ్రామం తరపు నుంచి యువ నాయకుడు నరేందర్, సర్పంచ్ బసంత్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఆత్మ కమిటీ వ్యవసాయానికి సంబంధించింది కాబట్టి నేను వ్యవసాయ కుటుంబంలోని పుట్టాను తాండూర్ నియోజకవర్గంలో నాలుగు మండలాలలో వ్యవసాయదారులకు విత్తనాలే కాని ఎరువులు సబ్సిడీ యంత్రాలు ఎటువంటి సమస్య రాకుండా చూసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ సర్పంచ్ ఉలేందర్.



**ధారూర్ జనవరి 25(ప్రజా జ్యోతి)** గ్రామ అభివృద్ధే ధ్యేయంగా ముందడుగు వేస్తూ గ్రామ సర్పంచ్ ఉలేందర్ నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు సమర్థవంతంగా సాగేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ నిత్యం గ్రామ పారిశుద్ధ్య కార్మికులతో చర్చలు నిర్వహిస్తున్నారు. ప్రతి వీధి, కా లనీ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసు కుంటూ,చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రతపై పర్యవేక్షణ పెంచారు. అలాగే గ్రామంలో ఉన్న సమస్యలపై ప్రత్యక్షంగా ఆరా తీసి,వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహణ

**యువ ఓటర్లు రాజకీయ ప్రక్రియలో భాగస్వాములు కావాలి**

**-- ఈఆర్వో, ఆర్డీవో ఎం. వాసు చంద్ర**




**పరిగి, జనవరి 25 (ప్రజాజ్యోతి):** 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పరిగి నియోజకవర్గం పరిధిలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈఆర్వో, ఆర్డీవో వికారాబాద్ ఎం. వాసుచంద్ర హాజంయ్యారు. ఆయనతో పాటు పరిగి ఏఈఆర్వో, తహశీల్దార్ వెంకటేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఆర్వో, ఆర్డీవో ఎం. వాసుచంద్ర మాట్లాడుతూ.. యువ ఓటర్లు అధిక సంఖ్యలో రాజకీయ ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి పౌరుడు నైతిక ఓటింగ్ ద్వారా దేశ భవిష్యత్తును నిర్దేశిం చాల్సిన బాధ్యత ఉందన్నారు. "నా భారతదేశం -- నా ఓటు, భారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు" అనే ట్యాగ్ లైన్ తో ఎన్వైడి--2026 లో భాగంగా ప్రతిజ్ఞను చేయించారు. ఈ ప్రతిజ్ఞ ద్వారా యువతలో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఎన్నికల పనిలో విశేష ప్రగతిని సాధించిన బీఎల్ఓ అలాగే సూపర్?వైజర్లకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. వారి సేవలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, బీఎల్ఓలు, సూపర్?వైజర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం

**- తహసీల్దార్ సాజిదా బేగం**




**ధారూర్ జనవరి 25(ప్రజా జ్యోతి)** మండల తహశీల్దార్ ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో రంగురంగుల ముగ్గులు వేసి ఓటర్ల దినోత్సవాన్ని సంబరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువ ఎంతో కీలకమని అధికారులు వివరించారు. అలాగే 80 సంవత్సరాలు నిండిన వయోవృద్ధు రాలి ని ఘనంగా సన్మానించి, ఆమెకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీలత,తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రజల్లో ఓటు హక్కుపై మరింత చైతన్యం తీసుకువచ్చిందని పాల్గొన్నవారు తెలిపారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన సర్పంచ్

**-జిపికె భాను ప్రసాద్ క్రికెట్ మెమోరియల్ టోర్నమెంట్ కు మంచి స్పందన**

**-విజేతగా నిలిచిన ఎ 11 జట్టు**

**-పదివేల నగదు బహుమతిని అందజేసిన నిర్వాకులు**

**-క్రీడాలు మానసికోల్లాసాన్ని పెంచుతాయి**

**-గ్రామ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి**






**తాండూరు జనవరి 25 ప్రజా జ్యోతి :** – తాండూరు మండలం చంద్ర వంచ గ్రామానికి చెందిన గడ్డమిడి పెద్దకుర్వ భాను ప్రసాద్ గత కొంతకాలం క్రితం మృతి చెందారు. దీంతో మృతుడి సోదరుడు గడ్డ మీది పెద్ద కుర్వ శివకుమార్ తన తమ్ముడి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించాలనే లక్ష్యంతో గడ్డమీది పెద్ద కుర్వ భాను ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. దీంతో ఆదివారం రోజు గ్రామ సర్పంచు పి సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఎంతో ఉత్సాహంతో ఉత్కంఠ భరితంగా కొనసాగిన క్రికెట్ టోర్నమెంటంలో ఈగల్ జట్టు రన్నర్ జట్టుగా నిలిచింది. విన్నర్ జట్టు గా నిలిచిన ఎ 11 జట్టు కు రూ 10 వేల నగదు బహుమతి ట్రోఫిని అందజేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేయడం కోసం గడ్డమీది పెద్ద కురువ శివకుమార్ తన తోటి స్నేహితుల సమక్షంలో ఎ 11 విన్నర్ జట్టుకు రూ 10వేల నగదు బహుమతి, రన్నర్ జట్టుకు రూ 5 వేల నగదు బహువంతి అందజేసినట్లు చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూచంద్రవంచ గ్రామ శివారులోని ఓ మైదానంలో నిర్వహించినగడ్డమిడి పెద్దకుర్వ భాను ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ లోఅద్భుతమైన ఆటతీరుతో విజయం సాధించిన ఎ 11 జట్టుకుహృదయపూ ర్వక అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. అలాగే క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని ఎవరు గెలిచినా ఓడిన స్నేహపూరితంగా ఉండాలని సూచించారు. గెలుపొందిన జట్టు మరింత బాధ్యతతో ముందుకు వెళుతుందని గుర్తు చేశారు. ఓటమి చెందిన జట్లు మరింత అనుభవంతో ముందుకు వెళ్లాల్సిన అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు, స్థానిక యువకులు అభిమానులు గ్రామస్తులు ఉన్నారు.

# కోడంగల్ కి ఒక న్యాయం వరంగల్ కి ఒక న్యాయమా ?

**- కొడంగల్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం**



**కొడంగల్ జనవరి 25 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మున్సిపాలిటీ ముఖ్యనాయకుల సమావేశంలోమాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూకొడంగల్ సీఎం సొంత నియోజకవర్గం లో అభివృద్ధి చేసింది మనంకొడంగల్ మున్సిపాలిటీ కి కాంగ్రెస్ ఇచ్చిన నిధులు శూన్యం.కెసిఆర్ హయాంలోని మనం అభివృద్ధి చేసింది ప్రారంభోత్సవం చేస్తున్నారు. ఆదివారం కొడంగల్ నియోజకవర్గం కొడంగల్ మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో , కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కొడంగల్ మున్సిపాలిటీకి రూపాయి నిధులు ఇచ్చింది లేదు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా 100ల కోట్లు రూపాయలు తెచ్చి రూపాయలను మంజూరు చేస్తే, వాటిని ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తున్నారు.. కొత్తగా కొడంగల్ మున్సిపాలిటీకి నిధులను మంజూరు చేసింది లేదు, వరంగల్లోరైతులకు రెండు కోట్లు ఇచ్చి ఈ కొడంగల్ లో ఉన్నరైతులకు ఆరు లక్షల ఎందుకు ఈ వ్యత్యాసం చూపిస్తున్నాడని నేను ప్రశ్నిస్తున్నాను కొడంగల్ మున్సిపాలిటీ మున్సిపాలిటీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు, కొడంగల్ మున్సిపాలిటీకి ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో, కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే జరిగింది ,50 పడకల ఆసుపత్రి మున్సిపాలిటీ భవనం, ప్రస్తుత ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చి గెలిచి రెండున్నర సంవత్సరాలు గడిచిన,కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి ప్రజలందరినీ మోసం చేసింది, ఒకటి రెండు పథకాలను అమలు చేసి వాటిని చూపిస్తూ మిగతా వర్గాలన్నిటిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమై మహిళలు, రైతులు ,యువకులు ఇలా అన్ని వర్గాలు అసంతృప్తితో ఉన్నారని కేసీఆర్ ప్రభుత్వము మళ్లీ ఎప్పుడు వస్తుంది అని ఎదురుచూస్తున్నరని తెలుపుతూ కొడంగల్ మున్సిపాలిటీకి జరగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టడానికి కొడంగల్ పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్నారని కొడంగల్ మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ నాయకుడు గంటి సురేష్ కుమార్, కడ జేఏసీ పవన్ కుమార్ లహోటి , కొడంగల్ మున్సిపాలిటీ , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# భక్తులకు సూర్యప్రభ వాహనంపై శ్రీమన్నారాయణు డి అభయం







ఏడుకొండల స్వామి కి ఏడువహన సేవలు రథసప్తమి సందర్భంగా విశేష ఉత్సవాలు పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల శ్రీ మహా లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో ఆదివారం 25. 01. 2025 రథసప్తమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రథసప్తమి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు (లిసప్త) ఏడు వాహనాలపై భక్తులకి దర్శనం ఇచ్చారు. రథసప్తమి ఉత్సవాలను ఒకరోజ బ్రహ్మోత్సవం అని అంటారు. ఉదయం5: 00 గ వాయిద్యం 6:00 గ సుప్రభాతం 7:00 గ తోమాల సేవ , అర్చన, గంటా8:00 గ సూర్యప్రభ వాహనంపై సూర్యనారాయణ మూర్తి గా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం 8:30 గ చిన్న శేష వాహనంపై చిద్విలాసంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం 9:00 గ గరుడ వాహనంపై కలియుగ దేవుడుగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం 9:30 గ హనుమంత వాహనంపై శ్రీరామచంద్ర మూర్తి గా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం ఇచ్చారు. 10: 00 గ లకు శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి రథస్తమి సందర్భంగా విశేషంగా పాలు, పెరుగు తేనె పసుపు చందనం వంటి సుగధద్రవ్యాలు తో ఘనంగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 4:00 కల్పవృక్ష వాహనంపై శ్రీ కృష్ణ అవతారం లో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం 5:00 గ సర్వభూపాల వాహనంపై శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం 7:00 గ చల్లని కాంతుల లో చంద్రప్రభ వాహనంపై శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం భక్తులకు ఇచ్చారు. రథసప్తమి సందర్భంగా ఆ దేవదేవుని దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో ఆ దేవదేవుని దర్శించుకున్నారు. భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు . కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, నందారం నారాయణ, నందారం శీను , గోపాల్, బాల ప్రకాష్, తదితరపుర ప్రముఖులు పురజనులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.